




# జోర్దార్

JORDAR TELUGU DAILY PAPER

జాతీయ, సామాజిక, సాంస్కృతిక, తెలుగు దినపత్రిక



డా॥ విక్రాంత్ తోట
M.D., General Medicine
జనరల్ ఫిజీషియన్
రి.నెం. 06099 (FULL TIME)

డా॥ సి.హెచ్. హర్షవర్ధన్
M.S., General Surgery
జనరల్ సర్జన్
రి.నెం. 24036 (FULL TIME)

AMEYA
MULTI SPECIALITY HOSPITAL

Patient Name ____
Ref. Docotor ____
Vill : ____
District ____ Date ____
Contact No. ____

అన్ని జనరల్ ఆపరేషన్లు, ఆర్థో & స్పైన్ ఆపరేషన్లు
మరియు సర్జికల్ ఎమర్జెన్సీలు చేయబడును.
24/7 వైద్య సేవలు అందించబడును.
Mancherial Chowrasta, KARIMNAGAR
Marketing Manager © 9949723824 | 6303725160



సంపుటి :03 సంచిక:331 పేజీలు :04 ధర :03/- ఆదివారం 24 నవంబర్ 2024 www.epaperjordartelugudaily.com Teltel01974


# దొడ్డ మనస్సును,దోచేది ఎవరు..?

**2016లో విద్యార్థులకు ఆటస్థలం కొరకు విరాళంగా ప్రకటించిన భూమి.**

**2024లో ప్రైవేట్ వ్యక్తుల భవన నిర్మాణానికి పునాదులు.**

**విరాళముగా ఇలా ప్రకటించి అలా తీసుకోవడం ఏమిటి అని స్థానికుల ప్రశ్న.?**

**రహదారిని కబ్జా చేయడానికి ప్రయత్నిస్తున్నారని ఆరోపణ.?**

**దొడ్డ మోహన్ రావు మౌనం వీడాలని స్థానికులు ముక్తకంఠంతో కోరుచున్నారు..**

**నర్సంపేట జోర్దార్ ప్రతినిధి కుంటమల్ల అరవింద్.**













ప్రభుత్వానికి విరాళంగా ఇచ్చిన భూమిలో ప్రైవేటు వ్యక్తుల భవన నిర్మాణం అక్రమమా..? సక్రమమా..? అనేది స్థానిక నర్సంపేట ప్రజలలో వెయ్యి డాలర్ల ప్రశ్నగా.?మిగిలింది.ఈ వ్యవహారముపై స్థలదాత దొడ్డ మోహన్ రావు మౌనం వీడాలని నర్సంపేట ప్రజలు ముక్తకంఠంతో కోరుచున్నారు.విద్యార్థుల ఆటస్థలం కొరకు విరాళంగా ఇచ్చిన భూమిలో ప్రైవేట్ వ్యక్తులు నిర్మాణము చేపట్టడమే కాకుండా భవన నిర్మాణానికి రహదారి అడ్డుగా వస్తుందని దారి హద్దులు చెరిపి కబ్జా చేయడానికి ప్రయత్నిస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు.దీని వెనక కొంతమంది రాజకీయ నాయకుల ప్రమేయం ఉందా..? అనే అనుమానాలు రేకెత్తుతున్నాయి. గతంలో భవన నిర్మాణమును 13వ వార్డు ప్రజలు వ్యతిరేకించడంతో కొద్దిరోజులు నిర్మాణాన్ని నిలిపి వేసిన వారు సమస్య సద్దుమనగడంతో మళ్లీ నిర్మాణ పనులు చేపట్టడం పలు అనుమానాలకు దారితీస్తుంది. ఇప్పటికైనా స్థలదాత దొడ్డ మోహన్ రావు,ప్రజాప్రతినిధులు, అధికారులు ఈ భవన నిర్మాణం పై సమాధానం చెప్పాల్సిన బాధ్యత ఉందని స్థానిక ప్రజలు కోరుచున్నారు.

## దాతృత్వానికి మరో పేరు దొడ్డ మోహన్ రావు.

నర్సంపేట ప్రాంతా అభివృద్ధికి కోట్ల రూపాయలు విరాళాలుగా అందించిన దానశీలి,మంచి మనస్సు గల వ్యక్తి ప్రముఖ వ్యాపారవేత్త దొడ్డ మోహన్ రావు.సమాజ సేవలో ఆయనకాయనే సాటి.అయన తండ్రి నర్సంపేట పట్టణంలో ప్రభుత్వఉపాధ్యాయుడిగా పని చేసిన బాలికల పాఠశాలలో ఆటస్థలం కొరకు గతంలో దొడ్డ మోహన్ రావు నివసించిన ఇంటిని 2016లో విరాళంగా ఇచ్చి మరోసారి నర్సంపేట ప్రాంత ప్రజల మన్ననలను పొందారు.ఈ సందర్భంలో అప్పటి మంత్రి హరీష్ రావు,ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి ఘనంగా సన్మానించడం జరిగింది. ఇదే సమయంలో మోహనరావు అప్పటి అధికారులు కలెక్టర్ జీవన్ పాటిల్,ఆర్డీఓ రామకృష్ణ రెడ్డికి ఇంటి పత్రాలు,తాళం చెవులు అందించారు.

## అక్రమ నిర్మాణమును.?

## అడ్డుకుంటున్న స్థానికులు.

మా 13వ వార్డులో ఉన్న సమాజ సేవకుడు దొడ్డ మోహన్ రావు నివాస భవనంను పాఠశాల విద్యార్థులకు ఆటస్థలంగా ఇవ్వడం హర్షించదగ్గ విషయమేనని కానీ కొంతమంది ప్రైవేటు వ్యక్తులు కబ్జా చేయడానికి ప్రయత్నిస్తే 13వ వార్డు సభ్యులతోపాటు స్థానిక ప్రజలతో ఉద్యమం చేపడతామని ఇప్పటికైనా అధికారులు,ప్రజా ప్రతినిధులు స్పందించాలని స్థానిక ఆబోతు రాజు యాదవ్,ఫైండ్ల గగన్,మోడం రామకృష్ణ డిమాండ్ చేస్తున్నారు.

# ఆర్జీ టు ఏరియా వర్క్ షాప్ కిట్ సెక్రటరీగా వంగ సురేష్.





**(జోర్దార్ ప్రతినిధి జబ్బార్ ఖాన్ కమాన్ పూర్)**

కమాన్ పూర్ గ్రామపంచాయతీ పరిధిలోని బాపూజీ నగర్ కు చెందిన వంగ సురేష్ సింగరేణి సంస్థ ఆర్ జి టు వర్క్ షాప్ ఐఎన్టియుసి ఫిట్ సెక్రటరీగా నియమితులయ్యారు. ఐఎన్టియుసి ఆర్జి 2 వైస్ ప్రెసిడెంట్ కొత్త సత్యనారాయణ రెడ్డి ఆధ్వర్యంలో యూనియన్ కార్యాలయంలో సమావేశం నిర్వహించి అన్ని ఫీట్ కమిటీలను ప్రకటించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సెంట్రల్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ ధర్మపురి హాజరై ప్రకటించడం జరిగింది. అలాగే జనరల్ సెక్రెటరీ అక్రమ్ కార్పొరేటర్ శంకర్ నాయక్ కాంట్రాక్టు కార్మిక సంఘం పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు దాసు మార్కండేయ మొదలగువారు పాల్గొన్నారు. ఓసిపి 3 ఫిట్ సెక్రటరీగా ప్రసాద్ ఓసిపి త్రీ సెక్రటరీగా కనుక శ్రీనివాస్ వకీల్ పల్లె మైన్ ఫిట్ సెక్రటరీగా జగదీష్, ఓసిపి త్రీ స్టోర్స్ సెక్రటరీగా పాషా సీఎం కార్యాలయ కార్యదర్శిగా ఏ సందీప్ 7 ఎల్ పి ఫిట్ సెక్రటరీగా తాటి రాయమల్లులను ప్రకటించడం జరిగింది.

# వినియోగదారులకు నాణ్యమైన సేవలు అందించాలి.

**రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు.**

**(జోర్దార్ ప్రతినిధి జబ్బార్ ఖాన్ కమాన్ పూర్)**



ఫైబర్ ఎయిర్టెల్ నెట్ ద్వారా వినియోగదారులకు సేవలు అందించాలని రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. శుక్రవారం రాత్రి పెద్దపల్లి పట్టణంలో ఎయిర్టెల్ ఎక్స్ స్ట్రీమ్ ఫైబర్ నెట్వర్క్ ను మంత్రి శ్రీధర్ బాబు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేడు గ్రామ గ్రామాన ఫైబర్ నెట్వర్క్ సేవలందించడం జరుగుతుందని అన్నారు. ప్రతి ఇంటిలో నెట్ ద్వారా వివిధ కార్యక్రమాలు మరియు ఆన్లైన్ కార్యక్రమాలు చేపట్టడం జరుగుతోందని స్పష్టం చేశారు. వినియోదారులకు ఎక్కువ సేవలు అందించి తక్కువ ధరకు కనెక్షన్లు ఇవ్వాలని ఆయన అన్నారు. ఈ సందర్భంగా ఫైబర్ నెట్ నిర్వాహకులు పిల్లి శేఖర్ మాట్లాడుతూ వినియోగదారులకు తక్కువ ధరలో అనగా 2500 రూటర్ తోపాటు కనెక్షన్ ఇవ్వడం జరుగుతుందని పేర్కొన్నారు. హై స్పీడ్ లో ఈ నెట్వర్క్ పనిచేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణారావు, ప్రభుత్వ విప్ ధర్మపురి ఎమ్మెల్యే అట్లూరి లక్ష్మణ్ కుమార్, తోపాటు ఫణిందర్, వెంకటేష్ ,రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

# వీణవంక మండలంలో పలు గ్రామాల్లో సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

**-ఇంటింటికీ వెళ్లి పంపిణీచేసిన ఒడితల ప్రణవ్ బాబు**

**(వీణవంక జోర్దార్ విలేకరి)**





వీణవంక మండలంలోని కనపర్తి, వల్భాపూర్, వీణవంక, రామకృష్ణాపూర్, పోతిరెడ్డిపల్లి, కొండపాక, రెడ్డిపల్లి, ఘన్ముక్ల, గంగారం, ఎల్బాక, చల్లూరు, మామిడాలపల్లి, గ్రామలో దాదాపు 10 లక్షలు విలువ గల చెక్కులను హుజురాబాద్ నియోజకవర్గ ఇన్చార్జ్ ఒడితల ప్రణవ్ బాబు గారి ఆధ్వర్యంలో ఇంటింటికి వెళ్లి వారి కుటుంబాలకు అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో వారి వెంట మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఎండీ సాహెబ్ హుస్సేన్ నాయకులు కర్ర భగవాన్ రెడ్డి ,చిన్నాల ఐలయ్య, చదువు జైపాల్ రెడ్డి, వడ్డేపల్లి కొమురయ్య,ఈదునూరి పైడి కుమార్, జున్నుతుల మధుకర్ రెడ్డి, కంకణాల జగదీశ్వర్ రెడ్డి, కట్కూరి ఉపేందర్ రెడ్డి, చింతల హరీష్ రెడ్డి, మాజీ సర్పంచ్ లు గంగాడి తిరుపతిరెడ్డి, ఎక్కడి రఘుపాల్ రెడ్డి,పంజాల సతీష్, పానుగంటి మధుకర్, కర్ర తిరుపతి రెడ్డి, పుల్లూరి కుమార్, రాజమల్లు,నూతన మార్కెట్ డైరెక్టర్లు కామెడీ శ్రీపతి రెడ్డి, నల్లగోని సతీష్, ఎండి రషీద్, మాదాసు సునీల్ , సుకాసి యాదగిరి తదితరులు పాలుగోన్నారు.

# గీతాంజలి హై స్కూల్ లో ఫ్రూట్స్ డే సెలబ్రేషన్స్

**నర్సంపేట జోర్దార్ ప్రతినిధి**



నిత్య జీవితంలో ఫ్రూట్స్ తినడం వల్ల లభించే విటమిన్ లతో మన ఆరోగ్యం నిలకడగా ఉంటుందని గీతాంజలి విద్యాసంస్థల చైర్మన్ వేములపల్లి సుబ్బారావు తెలిపారు.
నర్సంపేట పట్టణంలోని గీతాంజలి ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ లో వారాంతపు కార్యక్రమాలలో భాగంగా ఫ్రూట్స్ డే ను ఘనంగా నిర్వహించడం జరిగిందని పాఠశాల ప్రిన్సిపల్ గూడూరు ప్రవీణ్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులు వివిధ ఫ్రూట్స్ వేషధారణలో వచ్చి ఫ్రూట్స్ యొక్క ప్రాముఖ్యత అందులో లభించే విటమిన్ ల గురించి చాలా చక్కగా వివరించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా విచ్చేసిన గీతాంజలి విద్యాసంస్థల చైర్మన్ వేములపల్లి సుబ్బారావు మాట్లాడుతూ ఆరోగ్యమే మహాభాగ్యమని విద్యార్థులందరూ తప్పకుండా ప్రతిరోజు ఫ్రూట్స్ తినాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ ప్రిన్సిపల్ ఇంచార్జ్ రాధ, ఉపాధ్యాయులు శ్రీలత, చందన, యాస్మిన్, వీణ, పింకీ, శారద, ఉమా, వెన్నెల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# స్ఫూర్తి మానసిక దివ్యాంగుల పాఠశాలకు నిత్యవసర సామాన్లు అందజేత

**పెద్దపల్లి జోర్దార్ ప్రతినిధి:**




ఈరోజు పెద్దపల్లిలోని స్ఫూర్తి మానసిక దివ్యాంగుల పాఠశాల కు సెయింట్ ఆంటోనీపాఠశాల పిల్లలు మరియు అధ్యాపక బృందం రోజువారి ప్యాకెట్ మనీని దాచుకొని మానసిక దివ్యాంగుల పిల్లలకు నిత్యవసర సామాన్లను కొని అందజేయడం జరిగింది. స్ఫూర్తి మానసిక దివ్యాంగుల పాఠశాలకు ప్రతినెల డొనేషన్ ఇచ్చే సుందరి మేడం గారి ఆధ్వర్యంలో సెయింట్ ఆంటోనీ పాఠశాల ప్రిన్సిపాల్ మరియు అధ్యాపక బృందం, విద్యార్థిని విద్యార్థులు స్ఫూర్తి మానసిక దివ్యంగుల పాఠశాలను సందర్శించి వారికి నిత్యవసర సామాన్లను అందజేయడం జరిగింది.

# వాహనం రోడ్డుపైన పంచర్ అయిందా...చింతించాల్సిన అవసరం లేదు...

**(జోర్దార్ ప్రతినిధి జబ్బార్ ఖాన్ కమాన్ పూర్)**




ఏ వాహనమైన రోడ్డుపైన పంచర్ అయితే చింతించాల్సిన అవసరం లేదు. పెద్దపల్లి నుండి మంథని వరకు రోడ్డుపైన ఏ వాహనమైన పంచర్ అయితే ఫోన్ కాల్ కొడితే చాలు మై హూ నా అంటూ ప్రత్యక్షమైతాడు. వివరాల్లోకి వెళితే కమాన్ పూర్ క్రాస్ రోడ్డు వద్ద అజ్జు టైర్ వర్క్స్ ఓనర్ అజ్జు ఒక ట్రాలీలో ఆయిల్ ఇంజన్ తో పాటు ఎయిర్ ట్యాంక్ బిగించుకొని వాహనం పంచర్ చోటికి వెళ్లి అట్టి వాహనానికి పంచ ర్ చేసి దానిలో గాలి నింపి టైర్ వాహనానికి బిగిస్తాడు. ఎవరి వాహనమైన ఈ ప్రధాన రహదారిలో పంచర్ అయితే 99493 056 51 మొబైల్ పంచర్ వ్యాన్ ద్వారా వచ్చి బాగు చేయడం ఆయన వృత్తి. అలాగే మొబైల్ పంచర్ వాహనం అందుబాటులో ఉంటుందని అజ్జు తెలిపారు.

# వృద్ధాప్యంలో తల్లిదండ్రులను వదిలివేయడం చట్టరీత్యా నేరం

**పెద్దపల్లి ఆర్డీవో, మరియు పిడబ్ల్యూ ఫీల్డ్ ఆఫీసర్ స్వర్ణలత**

**పెద్దపల్లి జోర్దార్ ప్రతినిధి:**




పెద్దపల్లి జిల్లాలోని ఆర్డిఓ కార్యాలయంలో సీనియర్ సిటిజన్ ఆక్ట్ ప్రకారం వృద్ధాప్యంలో ఉన్న తల్లిదండ్రులను సొంత పిల్లలు వదిలివేయడం చట్టరీత్య నేరమని ఆర్డిఓ గారు పేర్కొనడం జరిగింది. ఈరోజు ఆర్డీవో కార్యాలయంలో 9 కేసులను పిడబ్ల్యూఓ ఫీల్డ్ ఆఫీసర్ స్వర్ణలత మేడం గారి ఆధ్వర్యంలో వృద్ధాప్య దంపతులను వదిలివేసిన పిల్లలకు కౌన్సిలింగ్ నిర్వహించడం జరిగింది .ఇలా వదిలేసిన పిల్లలకు చట్టరిత్య మూడు నెలల జైలు శిక్ష పదివేల జరిమానా విధించబడునని పేర్కొనడం జరిగింది.

# దళితులను మోసం చేసిందే బిఆర్ఎస్ పార్టీ...

**దళిత బంధు ఆగిపోవడానికి కారణం కౌశిక్ రెడ్డి, ఓడితెల ప్రణవ్ అన్నారు...**

**(హుజురాబాద్ జోర్దార్ నిఘా పడాల రమేష్).**



దళిత బంధు విషయంలో పూటకో మాట మాట్లాడే కౌశిక్ రెడ్డి ముందు తాను సామాజిక మాధ్యమాల్లో వైరల్ చేస్తున్న ఫోటోను చదవమని హితవు పలికారు హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్. వీణవంక మండలం బొంతుపల్లి గ్రామములో ప్రణవ్ మీడియాతో మాట్లాడుతూ చదువురాని వ్యక్తి చేసే పనులు అన్ని ఇలాగే ఉంటాయని ఎమ్మెల్యే చెప్తున్నట్టుగా ఆ లెటర్లో దళిత బంధు ఇవ్వమని,ఆపమని ఎక్కడాలేదని అందుకు సంబంధించిన డబ్బులకు వడ్డీ పడే విషయంలో సైబర్ క్రైమ్ నేరగాళ్లు దోచుకునే అవకాశం ఉన్నందున అలాంటి సైబర్ క్రైమ్ బారిన పడకుండా ఉండేందుకు ప్రభుత్వం అకౌంట్ లను వెరీఫై చేసి స్టేటస్ కో మెయింటెన్ చేయమని మాత్రమే చెప్పారని తెలిపారు. రాజకీయ పబ్బం గడుపుకోవడానికి జూన్ లో వచ్చిన లెటర్ ను ఇప్పుడు వైరల్ చేస్తూ దళితులను తప్పుదోవ పట్టిస్తున్నాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ నాయకులను కాదు ముందు కౌశిక్ రెడ్డిని హుజురాబాద్ నుంచి బహిష్కరించాలని,అసలు హుజురాబాద్ లో దళిత బంధు ఆగిపోవడానికి ప్రధానకారణం కౌశిక్ రెడ్డి అని మరోసారి తెలిపారు. బిఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు ఒక్క డబుల్ బెడ్ రూమ్ ఇవ్వనందుకు,దళితబంధు ఇవ్వనందుకు,కొత్త రేషన్ కార్డులు ఇవ్వనందుకు,దళితులకు మూడెకరాల భూమి ఇవ్వనందుకు,నిరుద్యోగులకు ఒక్క ఉద్యోగం కూడా ఇవ్వనందుకు గ్రామాల్లో తిరగనియ్యర్ధని ప్రణవ్ అన్నారు. ప్రజల విశ్వాసాన్ని కోల్పోయి అధికారం పోయి,పార్లమెంట్ ఎన్నికల్లో గుండుసున్న వచ్చినా మారడం లేదని అన్నారు. మరొకసారి కాంగ్రెస్ పార్టీ నాయకులపై,కాంగ్రెస్ పార్టీపై విమర్శలు చేస్తే చూస్తూ ఊరుకోబమని హెచ్చరించారు.

# స్నేహితుని కుటుంబానికీ ఆర్థిక సాయంగా

# 10,000 రూపాయలు అందజేసిన బాల్య మిత్రులు

**(వీణవంక జోర్దార్ ప్రతినిధి)**



వీణవంక మండలం నరసింహులపల్లె గ్రామానికి చెందిన కుమారస్వామి అనారోగ్యంతో చనిపోగా అతని కుటుంబానికి ఆర్థిక సాయంగా పదివేల రూపాయలు శనివారం రోజు 1999 - 2000 సంవత్సరం టెన్త్ క్లాస్ బాల్య స్నేహితులు వారి కుటుంబానికి అందించడం జరిగింది. ఈ సందర్భంగా పలువురు స్నేహితులు మాట్లాడుతూ ఈ లోకంలో స్నేహానికి మించిన బంధం మరొకటిలేదని అందరితో మమేకమై కలివిడిగా కష్టసుఖాలను పాలుపంచుకునే ఆప్త మిత్రుడు దూరమవ్వడం చాలా బాధాకరమని భౌతికంగా మా మధ్య లేకపోయినా అతని భావాలు మాపై చూపించిన ఆధారాభిమానాలు ఏనాటికి చెరగని స్మృతులుగా మా మధ్య మెదలాడుతూనే ఉంటాయని జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. మిత్రుడు కుటుంబానికి ఎల్లవేళలా తమవంతుగా సహాయ సహకారాలు అందిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్నేహితులు నీల కుమారస్వామి, మొహమ్మద్ ఖాజా ,ఉయ్యాల రాజు ,కళ్యాణం రాజు,మోటం శ్రీనివాస్, మాదాసి సునీల్, గిరవేణ కుమార్,గెల్లు కుమార్ ,కొండిల్ల పరమేష్ ,మహమ్మద్ ముక్రం ఖాన్ ,పిట్టల సురేష్ ,బొమ్మ నాగరాజ్ పాల్గొన్నారు.

# కొత్త ఓటర్ నమోదు, సవరణలకు ప్రత్యేక క్యాంపు

**మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఇంగిలే రామారావు**

**ఇల్లంతకుంట జోర్దార్ విలేకరి**



ఇల్లంతకుంట మండలంలో 18 సంవత్సరాల నిండిన యువతి యువకులు కొత్త ఓటర్గా నమోదు చేసుకొనుటకు అలాగే ఓటరు జాబితాలో ఏవైనా చేర్పులు మార్పులు పేర్ల తొలగింపులు సవరణకు రెండు రోజుల ఏర్పాటు చేశారన్నారు ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ అధ్యక్షులు రామారావు మాట్లాడుతూ 1 జనవరి 2025 నాటికి 18 సంవత్సరాలు నిండిన వారు కొత్త ఓటర్ గా నమోదు చేయుటకు తొలగింపులు, సవరణలకు ఎన్నికల సంఘం వారు సిఫార్సు చేసిన ఫారం 6, 7 ,8 ఫారాలు క్లెయిమ్లు దరఖాస్తు చేయుటకు ఈరోజు మరియు రేపు నవంబర్ 24 చివరి రోజు కావున ఇల్లంతకుంట మండలంలోని 18 గ్రామాల పోలింగ్ కేంద్రాలలో స్పెషల్ క్యాంపన్ డేస్ నిర్వహిస్తున్నారని తెలిపారు. సంబంధిత బి ఎల్ ఓ లు ఉదయం 10 గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు అందుబాటులో ఉంటారని ఈ అవకాశాన్ని ఇల్లంతకుంట మండలంలో ఉన్న యువతి యువకులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గోడిశాల పరమేష్ మల్లేష్ .లాల్ శ్రీపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పలు అభివృద్ది పనులకు నిధులు మంజూరుకై ఒడితల ప్రణవ్ బాబుకు వినతి


**(వీణవంక జోర్దార్ ప్రతినిధి)**



వీణవంక మండలం బొంతుపల్లి గ్రామంలో సిఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ లో భాగంగా గ్రామంలోకి వచ్చిన ఒడితల ప్రణవ్ గారిని గ్రామంలోని వివిధ అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయాలని, మీరు మళ్ళీ గ్రామం లోకి వచ్చేవరకు రెండు పనులైన మంజూరు చేయాలని ప్రణవ్ బాబును కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ చదువు జితేందర్ రెడ్డి,తాజా మాజీ ఉప సర్పంచ్ బావు సంపత్, కోరుకంటి శంకర్, బావు నాగయ్య, పొన్నాల లక్ష్మన్, ఓజ్జా కుమారస్వామి, తదితరులు నిధులు కోరిన వారిలో ఉన్నారు.

# ట్రిపుల్ ఐటి విసిని సన్మానించిన రామ్నాథ్

**ముధోల్ జోర్ధార్ ప్రతినిధి**



బాసర ట్రిపుల్ ఐటి విసి ప్రొఫెసర్ గోవర్ధన్ ను శనివారం ఏఎంసి డైరెక్టర్ రాథోడ్ రామ్నాథ్ మర్యాదపూర్వకంగా శాలువతో సన్మానించారు. ట్రిపుల్ ఐటీ లోని సమస్యలను వెంటనే పరిష్కరించాలని అదేవిధంగా విద్యార్థులకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నవీన్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా పాలన పై సారధి కళాకారుల ఆట,పాట

**(కరీంనగర్ జోర్దార్ ప్రతినిధి)**



రాష్ట్ర ప్రభుత్వం మొదటి వజ్రోత్సవాలలో భాగంగా ప్రవేశపెడుతున్న ఆరు గ్యారంటీల అమలు పై జిల్లా కలెక్టర్ పమేలసత్పతి గారి సూచన మేరకు సమాచార పౌర సంబంధాల శాఖ అధికారి లక్ష్మణ్ కుమార్ గారి నేతృత్వంలో తెలంగాణ సాంస్కృతిక సారథి కళాబృందం చొప్పదండి మండల కేంద్రంలో మున్సిపల్ కమిషనర్ నాగరాజు గారి సమక్షంలో సంక్షేమ పథకాలను వివరిస్తూ ఆట,పాటలతో అలరించారు చొప్పదండి మండలంలోని చాకుంటా, కొలిమికుంట గ్రామాలలోను కళా ప్రదర్శన నిర్వహించారు ఆయా గ్రామాల కార్యదర్శులు,ఆశావర్కర్లు, అంగన్వాడీలు, ఎఎన్ఎంలు భాగస్వాములయ్యారు కార్యక్రమంలో కళాకారులు దుర్గం మురళి,ఓల్లాల వాణి,పొద్దుపొడుపు శంకర్, కైరి తిరుపతి గౌడ్,గొల్లపల్లి శ్రీకాంత్ చారి,సోనీ పటేల్, రాధా,సంధ్య,అర్చన,ఉదయ, నవాజ్ తదితరులు పాల్గొన్నారు

# భూపాలపల్లి బాల రక్షా భవన్ సిబ్బంది ఉన్నట్టా లేనట్టా

- జిల్లాలో బాలలకు రక్షణ కరువు
- కాటారం మండలం కొత్తపల్లిలో బాలలతో బండ చాకిరీ చేస్తున్న హై స్కూల్ యాజమాన్యం
- భూపాలపల్లి 1098 కు ఫోన్ చేసినా పట్టించుకుని సిబ్బంది రామ్ చరణ్
- 1098 సిబ్బంది ఫిర్యాదుదారులతో నిర్లక్ష్యపు సమాధానం
- 24 గంటలు పిల్లల రక్షణలో అందుబాటులో ఉండాల్సిన వీరు సొంత పనులకు పెద్దపీట
- ఆర్థిక ఒప్పందాలు కుదు ర్చుకొని కేసులను నీరుగారిస్తున్న వైనం
- జిల్లాలో నామమాత్రపు బాల సదనం.
- జిల్లాలో జాడలేని బాలల సంక్షేమ సమితి
- వెంటనే విచారణ జరిపిస్తాను జిల్లా సంక్షేమ అధికారి చిన్నయ్య

(వరంగల్ జోర్దార్ నిఘా )










జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో అవసరంలో ఉన్న పిల్లలకు రక్షణ రోజురోజుకీ మరింత కొరవడుతోంది. తాజాగా కాటారం మండలంలోని కొత్తపల్లి హైస్కూల్లో ఉపాధ్యాయ బృందం బడి పిల్లలతో బండ చాకిరి చేస్తున్న వైనం వెలుగు చూసింది. ఈ క్రమంలో కొంతమంది సామాజిక కార్యకర్తలు ఇట్టి విషయాన్ని 1098 చైల్డ్ హెల్ప్ లైన్ కు తెలియపరచగా, ఏమాత్రం పనిచేయాలని ఆలోచన లేనటువంటి బిఆర్పి సిబ్బంది నిర్లక్ష్యంగా సమాధానం ఇస్తూ, తప్పుడు ఫిర్యాదు చేశారని ఫిర్యాదుదారులనే భయభ్రాంతులకు గురి చేయడం వీడ్డూరం. వివరాల్లోకి వెళితే... గత కొన్ని రోజులుగా కాటారం మండలంలోని కొత్తపల్లి హైస్కూల్లో బడి పిల్లలతో స్కూల్ యజమాన్యం బండ చాకలి చేయిస్తూ సమోసాలు, వాటర్ క్యాన్లు తెప్పిస్తూ, మండలంలో నడిరోడ్డుకు అనుకుని ఉన్న స్కూల్ నందు రోజు కొన్ని వందల లారీలు వస్తూపోతున్న ఈ క్రమంలో పాఠశాల ఉపాధ్యాయుల కారులను పిల్లలు శుభ్రపరుస్తూ చాలా ప్రమాదకర పరిస్థితిలో కొందరు సామజిక కార్యకర్తల కంటపడ్డారు. ఇట్టి సమాచారాన్ని జిల్లాలో 24/7 పిల్లలకు అందుబాటులో ఉంటుందన్న ఉద్దేశంతో చైల్డ్ హెల్ప్ లైన్ కు కాల్ చేసి తెలియపర్చుగా అట్టి సమాచారాన్ని అందుకున్న 1098 సిబ్బంది పెరుమాండ్ల రాంచరణ్ ఫిర్యాదుదారులతో నిర్లక్ష్యపు సమాధానం ఇస్తూ, ఎలాంటి క్షేత్రస్థాయి పర్యటన చేయకుండానే అటువంటి విషయం అబద్ధమని కేసును నీరు గార్చి, మరుసటి రోజు ఫిర్యాదుదారే తిరిగి 1098కు కాల్ చేసి విషయం గురించి ఆరా తీయగా, ఫిర్యాదుదారున్ని తప్పుదోవ పట్టించు జరిగింది ఇదిలా ఉండగా జిల్లాలో పొరుగు సేవల విధానంలో పనిచేస్తున్న బాల సదనం సిబ్బంది సైతం కనుమరుగు కావడం మరింత ఆశ్చర్యకరం. అక్రమ నియామకాలతో, అడ్డా దారిలో వచ్చిన సిబ్బంది తోక జాడిస్తూ మెల్లగా జారుకొని, బాల సదనంలో సిసి కెమెరా లు తీసివేసి, దాదాపు 10 లక్షల విలువైన ఫర్నిచర్ దొంగలపాలు అవుతోందని వినికిడి. అంతేకాకుండా, గత కొన్ని రోజులుగా బాలల సంక్షేమ సమితి సైతం జాడ లేకుండా పోయింది. గత సంవత్సరం హనుమకొండ, భూపాలపల్లి జిల్లాలో రెండు చోట్ల సిట్టింగ్ ఫీజులు వస్తాయనే ఉద్దేశంతో అందిన కాడికి అందునంత దండుకున్న సదరు కమిటీ, ప్రస్తుతం భూపాలపల్లిలో జిల్లాలో సిట్టింగ్ ఫీ బడ్జెట్ రానందున ఈ కమిటీ జిల్లాలో కనుమరుగైంది. దీనిబట్టి చూస్తే సదరు కమిటీ కేవలం రెండు చోట్ల సెట్టింగ్ ఫీజులు వస్తాయన్న ఉద్దేశాన్ని మాత్రమే మనం గమనించవచ్చు. ప్రస్తుతం బడ్జెట్ లేనందున వారు రాంవడం లేదు. జిల్లాలో రక్షణ అవసరమున్న పిల్లలకు ఏమాత్రం సంరక్షణ అందడం లేదనేది నూటికి నూరు శాతం వాస్తవమని తెలుస్తుంది. అయితే ఇదిలా ఉండగా, బాల రక్షా భవన్ లో సిబ్బంది కొందరు తప్పుడు దృవీకరణ పత్రాలు పెట్టి ఉద్యోగాలు సంపాదించారనినే కారణంతో బీఆర్పి సిబ్బంది ఉద్యోగ కాంట్రాక్టు రెన్యూవల్స్ లేక అసలు సిబ్బంది ఉన్నట్టా లేనట్టా అనే అయోమయ పరిస్థితి నెలకొంది. పట్టించుకోవాల్సిన జిల్లా సంక్షేమ అధికారి చిన్నయ్య అట్టి వారిని ఉద్యోగం నుండి తీసివేసి అర్హులైన నిరుద్యోగులకు అవకాశం ఇవ్వకుండా నిమ్మకు నీరెత్తినట్లు చూస్తూ ఉండడం గమనార్హం. వెరసి భూపాలపల్లి జిల్లాలో పిల్లలకు పూర్తిగా రక్షణ, సంరక్షణ కరువైందని చెప్పవచ్చు. ఇప్పటికైనా పాలనాధికారి స్పందించి బాల రక్షా భావన్ ను ప్రక్షాళన చేసి అర్హులకు న్యాయం చేయాలని బాధిత తల్లిదండ్రులు పత్రికా ముఖంగా కోరుతున్నారు. అయితే జోర్ధార్ నిఘా టీం కాటారం మండలం కొత్తపల్లి హైస్కూల్ పిల్లల బండ చాకిరి ఉదంతాన్ని గూర్చి జిల్లా సంక్షేమ అధికారి చిన్నయ్యను చరవాణిలో సంప్రదించగా విచారణ జరిపించి న్యాయం చేస్తామని తప్పు చేసిన వారిపై చర్య తీసుకుంటామన్నారు

# మతాలకు అతీతంగా బిజెపిని గెలిపించిన మహా ప్రజలు

**బిజెపి నాయకులు తాటివార్ రమేష్**

ముధోల్ జోర్ధార్ ప్రతినిధి

మహారాష్ట్రలోని అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు శనివారం వెలువడ్డాయి. ప్రచారం నిమిత్తం ముధోల్ నుండి బిజెపి నాయకుడు తాటివార్ రమేష్ నాయగాం నియోజకవర్గానికి ఇన్చార్జిగా వెళ్లి ప్రత్యేకంగా బిజెపి తరఫున ప్రచారం నిర్వహించారు. అంతేకాకుండా మహారాష్ట్ర ప్రజలను తనదైన శైలిలో హిందూ ధర్మం పట్ల నచ్చి చెప్తూ ఇంటింటికి తిరుగుతూ ప్రజలకు భారతీయ జనతా పార్టీకి ఓటు వేయాలని అభ్యర్థించారు. సొంత ఇంటిని వదిలి మహారాష్ట్రలో ఉంటూ తాను భారతీయ జనతా పార్టీని గెలిపించాలనే తపనతో మహారాష్ట్రలో ప్రచారం నిర్వహించారు.



ముధోల్ ఎమ్మెల్యే రామారావు పటేల్ ఆదేశాల మేరకు తాను నాయగాం ఇంచార్జ్ గా ఉండాలని ఆదేశాల మేరకే బిజెపి పార్టీ గెలుపుకు కృషి చేసినందుకు పార్టీ కార్యకర్తలు ఎమ్మెల్యే తాటివారి రమేష్ ని అభినందించారు.

# మహారాష్ట్ర లో బిజెపి కూటమి ఘనవిజయంతో నిర్మల్ బీజేపీ కార్యాలయంలో సంబరాలు

(నిర్మల్ జోర్ధర్ ప్రతినిధి)

మహారాష్ట్ర ఎన్నికలలో బిజెపి కూటమి ఘన విజయం సాధించిన నేపథ్యంలో శనివారం నిర్మల్ జిల్లా బిజెపి పార్టీ కార్యాలయంలో పార్టీ నాయకులు సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా టపాసులు పేల్చి ఒకరినొకరు స్వీట్లు తినిపించుకున్నారు. అనంతరం జిల్లా బీజేపీ అధ్యక్షులు అంజుకుమార్ రెడ్డి మాట్లాడుతూ మహారాష్ట్రలో బీజేపీ కూటమి ఘన విజయం సాధించడం అభినందనీయమని ఆయన తెలిపారు. ప్రధాని నరేంద్ర మోదీ దేశాన్ని అభివృద్ధి దిశలో నడిపిస్తున్నారని తెలిపారు. మహారాష్ట్ర ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు రావుల రామ్నాథ్, అయ్యన్న గారి భూమయ్య, నారాయణరెడ్డి సామ రాజేశ్వర్ రెడ్డి, మెడిసిమ్మె రాజు, రాచకొండ సాగర్, కోరిపల్లి శ్రావణ్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు సాదం అరవింద్, ఆడెపు సుధాకర్, అల్లం భాస్కర్, శ్రీరామోజు నరేష్, కొండాజి శ్రావణ్, మూడోరపు దిలీప్, భరత్, తోట సత్యనారాయణ, నరసయ్య తదితరులు పాల్గొన్నారు.



# నిరుపేద కుటుంబ దాన సంస్కరణకు పొన్నం యువసేన ఆర్థిక సహాయం

జోర్దార్ రిపోర్టర్ ఎల్కతుర్తి

ఎల్కతుర్తి మండలం వల్బపూర్ గ్రామంలో నిరుపేద కుటుంబానికి చెందిన బోలోజు శేఖరయ్య మరణించన విషయం తెలుసుకున్న పొన్నం యువసేన వ్యవస్థాపకులు తంగళ్ళపల్లి రమేష్ శేఖరయ్య పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. అనంతరం శేఖరయ్య భార్య మణమ్మకు మనోధైర్యాన్ని చెప్పుతూ దాన సంస్కరణకు ఆర్థిక సాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా తంగళ్ళపల్లి రమేష్ మాట్లాడుతూ మండలంలో ప్రతి ఒక్క నిరుపేద కుటుంబానికి అండగా చేయూతగా పొన్నం యువసేన ఎల్లవేళలా అండగా ఉంటుందని శేఖరయ్య కుటుంబానికి ఆ భగవంతుడు మనోధైర్యాన్ని ప్రసాదించాలని అన్నారు పొన్నం యువసేన వ్యవస్థాపకులు తంగళ్ళపల్లి రమేష్ తో పాటు కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు సుమన్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తంగళ్ళపల్లి కొమురయ్య కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు దాన సంస్కరణ కార్యక్రమంలో పాల్గొన్నారు



# కేజీబీవి విద్యార్థులకు వసతులు కల్పించడంలో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటాం

**: జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్**

(నిర్మల్ జోర్దార్ ?ప్రతినిధి)



కేజీబీవీ విద్యార్థులకు వసతులు కల్పించడంలో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. శనివారం మామడ మండల కేజీబీవి పాఠశాలను స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ తో కలిసి ఆమె సందర్శించారు. ముందుగా తరగతి గదులు, వంట గది, మరుగుదొడ్లు, స్నానపు గదులను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేసారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వ వసతి గృహాల్లో విద్యార్థులకు మెరుగైన వసతులు కల్పించాలని ఆదేశించారు. విద్యార్థులకు కనీస వసతులు కల్పించడంలో నిర్లక్ష్యం వహిస్తున్న కేజీబీవి ప్రత్యేక అధికారి, మండల ఎంపిడిఓ లకు కలెక్టర్ షోకాజ్ నోటీసులు జారీ చేశారు. ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు నాణ్యమైన విద్యతోపాటు మెరుగైన వసతులు కల్పించాలని అన్నారు. ప్రతిరోజు విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనాన్ని అందించాలన్నారు. వంటకు నాణ్యమైన సరుకులను, కూరగాయలను మాత్రమే వాడాలన్నారు. విద్యార్థులందరికీ స్వచ్ఛమైన త్రాగునీరు మాత్రమే అందించాలని తెలిపారు. వసతి గృహాలలో త్రాగునీరు, వంటగది, స్నానపు గదులు, మరుగుదొడ్లు నిరంతరం పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు. పాఠశాల ప్రాంగణంలో పిచ్చి మొక్కలను తొలగించాలని, నిర్లక్ష్యం వహిస్తే సంబంధిత అధికారులు సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. కలెక్టర్ వెంట జిల్లా విద్యాశాఖ అధికారి పి.రామారావు, ఎంపీడీవో సుశీల్ రెడ్డి, కేజీబీవి కోఆర్డినేటర్ సలోని, ప్రత్యేకాధికారి జ్యోతి, అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# శిశు మందిర్ లో వింటర్ డే ఉత్సవాలు

ముధోల్ జోర్ధార్ ప్రతినిధి

ముధోల్ మండల కేంద్రములోని తహసిల్ రోడ్ లో గల శ్రీ సరస్వతీ శిశు మందిర్ పాఠశాలలో "వింటర్ సీజన్ డే" ఉత్సవాలను విద్యార్థులు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా చలికాలంలో వెచ్చదనం కొరకు స్వెటర్లను వేసుకోవడంతో పాటు ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపాలని సూచించారు. వింటర్ డే ఉత్సవాల్లో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆచార్యులు, మాతాజీలు, విద్యార్థులకు అనేక ఆటలు ఆడించి పిల్లలను ఉత్తేజిత పరిచారు.



# కార్తీక మాస ఉసిరిక చెట్టు నీడ న భోజనం

(జమ్మికుంట జోర్దార్ విలేఖరి)

దేవదానవ సంగ్రామంలో కొన్ని అమృత బిందువులు పొరపాటున భూమ్మీద పడటంతో పుట్టిందే ఉసిరి.ఇది సకల మానవాళిని రక్షిస్తుంది. వృద్ధాప్యాన్ని దరిచేరనివ్వని ఔషద మొక్కలలో మేటి ఉసిరి..ఉసిరి చెట్టు అనేక ఔషధ గుణాలను కల్గిన వృక్షం మరియు దామోదరునికి (శ్రీహరికి) అత్యంత ప్రీతిపాత్రమైన వృక్షం. అందుకే ఈ కార్తీక మాసం నాల్గవ సోమవారం అనగా 25 11 2024 సాయంత్రము 7.00 గం %శ్రీశ్రీ% లకు మన శ్రీ విశ్వేశ్వర స్వామి దేవాలయం బొమ్మల గుడి జమ్మికుంట ఆలయం లో ఉసిరిక చెట్టు నీడ లో భోజనాలు కలవు .అందరూ హాజరై ఆ పార్వతీ పరమేశ్వరుల అనుగ్రహానికి పాత్రుల కాగలరని మనవి.(వనభోజనాలక ఉసిరి చెట్టు నీడ శ్రేష్టం.).

**ఇట్లు: అన్నపూర్ణ సేవా సమితి**

**అన్నప్రసాదదాత**

**అయిత కళావతి శివ ప్రకాష్**

**ఉషశ్రీ సంతోష్**

**శ్వేత హరి శంకర్**

**కొమురవెల్లి అరుణ్ జ్యోతి**

**సాయిరాం**

## కార్తీక మాస వన భోజనాలు

కార్తీక మాసం
పరమ పవిత్రమైన మాసం
సకల దేవతలను పూజిం చే మాసం
సూత మహాముని శ్రీ కృష్ణుడు వనభోజనాలు చేసిన కథలు
మహిళలకు ప్రత్యేకంగా
వాయినాలు పసుపు కుంకుమ బొట్టు పెట్టి పండ్లు ఇచ్చే మాసం
ఇంటిల్లిపాది బంధుమిత్రులతో కలిసి ఆనందంగా ఉత్సాహంగా
ఉసిరి చెట్టు కింద
వనభోజనాలు చేసే పండుగ
చిన్న పిల్లలు మహిళలు మ మామిడి మర్రి వేప చెట్లకు ఊయలలు వేసి ఊగుతూ సంతోషం
ఉసిరి చెట్టు సర్వరోగ నివారిణి
ఇంటి ముందు దీపాల అలంకరణ లు
వాకిట్లో రంగు రంగుల ముగ్గుల హరివిల్లు
దేవాలయాలలో భక్తుల సందడి
నది స్నానాలు సముద్రపు స్నానాలకు హడావుడి
మహిళల పసుపు బొట్టు
శివాలయాల్లో కిటకిట
ధరలు ఆకాశాన్ని అందుకోవడంతో కటకట
పర్యావరణ పరిరక్షణ కాలుష్య నివారణ స్వేచ్ఛమైన గాలి
సామూహిక భావన వనభోజనాల అసలు సిసలైన రహస్యం
భక్తి గీతాలు భక్తి పాటలు భజన సంకీర్తన గీతాల తన్మయత్వం తాదాత్మ్యం
కార్తిక మాసం అపూర్వం అనిర్వచనీయం, ఆదర్శప్రాయం
పరిశోధనాత్మకం, పరిశీలనాత్మకం



**డాక్టర్.ఎస్.విజయ భాస్కర్.,**
**9290826988**

## శిశు మందిర్లో పోషకుల సమావేశం




ముధోల్ జోర్ధార్ ప్రతినిధి

ముధోల్ మండల కేంద్రములోని శ్రీ సరస్వతీ శిశు మందిర్ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి విద్యార్థుల పోషకుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో ఆదిలాబాద్ విభాగ్ సహ కార్యదర్శి సరుకొండ దామోదర్ , నిర్మల్ జిల్లా కోశాధికారి ధర్మపురి సుదర్శన్ పాల్గొని విద్యార్థుల స్థాయి వారి సామార్థ్యం ఆచార్యుల ప్రణాళిక, కృషి , పరీక్షలు, ఫలితాలు, పోషకుల సహకారం విద్యార్థులపై శ్రద్ధ మొదలగు విషయాలను చర్చించి సలహాలు సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆచార్యులు, పోషకులు, తదితరులు పాల్గొన్నారు.


## యూపీఎస్సి ఫలితాల్లో ముధోల్ వాసి ప్రభంజనం



ముధోల్ జోర్ధార్ ప్రతినిధి

మండల కేంద్రమైన ముధోల్ వాసి సందీప్ వాఘ్మారే ఇటీవల విడుదలైన యూపీఎస్సి ఫలితాల్లో ఆల్ ఇండియా 45 వ ర్యాంకు సాధించి అందరికి ఆదర్శంగా నిలిచాడు. నిరుపేద కుటుంబంలో జన్మించి అత్యున్నత స్థానాలు అధిరోహించడం ముధోల్ వాసులకు గర్వమని తెలిపారు.10 వ తరగతి విద్యనసభ్యసించిన పిదప రాష్ట్రంలోని బాసరలో కొలువుతీరిన ట్రిపుల్ ఐటీలో సీటు సంపాదించి 2014 లో ఇండియన్ రైల్వేలో సీనియర్ సెక్షన్ ఇంజనీర్ ఉద్యోగం సంపాదించాడు. తదనంతరం 8 సంవత్సరాల తరువాత టిఎస్ పి ఎస్సి పాలిటెక్నీక్ లెక్చరర్ ఫలితాల్లో సైతం ప్రతిభ చాటాడు.నేడు యూపీఎస్సి ఫలితాల్లో ర్యాంకు సాధించి గ్రామస్తులు ప్రతి ఒక్కరికి ఆదర్శంగా నిలిచాడు.

# గిరి బాంధవులు రాథోడ్ భీం రావ్




వర్తమాన కాలంలో గోరంత సహాయం చేసి కొండంత చేశామని చెప్పుకుంటున్న తీరును మనమంతా గమనిస్తున్నాము. ఇది నాతో మాత్రమే సాధ్యమంటూ ప్రచారం చేసుకుంటున్న పైత్యాన్ని చూసి ఆశ్యర్యపోతున్నాము. ఇందుకు భిన్నంగా తన చెంతకు వచ్చిన సహాయార్థులకు అడిగినది లేదనకుండా ఇచ్చే సుమనస్కులు, మృధుస్వభావి రాథోడ్ భీం రావ్ గారు. ప్రచారాన్ని ఇష్టపడని సహృదయులు. ఉట్నూరు ప్రాంతానికి వన్నె తెచ్చిన సౌజన్యమూర్తి.

రాథోడ్ భీం రావ్ గారు నాకు మూడు దశాబ్దాలుగా సుపరిచితులు. పాఠాలు బోధించే ఉపాధ్యాయులు అంటే ఆయనకు అపారమైన గౌరవం. సమాజంలో చైతన్యం అనేది విద్య ద్వారనే సాధ్యమని నమ్మే ఆచరణీయులు. అందుకనే పేదరికంతో ఎవరు కూడా విద్యకు దూరం కావద్దని కోరుకుంటారు. బాల్యంలో తన చదువుకు ఆటంకం కలిగించిన ఆర్థిక పరిస్థితులు మరొకరికి రావద్దని ఆశిస్తారు. ఉన్నత చదువులను కొనసాగించే విద్యార్థులకు ఆయన నిత్యం అండగా ఉంటారు. ఏజెన్సీలో అచ్చమైన విద్యా ప్రేమికులు ఆయన.

సాంస్కృతిక, సాహిత్య, క్రీడా కార్యక్రమాలంటే ఆయనకు చాలా ఇష్టం. ఆయా రంగాల్లో ఎదుగుతున్న పిల్లలకు తడుముకోకుండా సహాయం అందిస్తారు. నీతి నిజాయితీతో కష్టడితే తప్పకుండా ఫలితం సాధిస్తారనే నమ్మకాన్ని కల్గిస్తారు. ఉట్నూరు ప్రాంతంలో సామాజిక సేవారంగంలో గొప్పకీర్తిని పొందారు. లంబాడి తాండాలకు, గోండు గూడలకు రోడ్డు సౌకర్యం, మంచినీటి వసతులు, ప్రభుత్వ భవన నిర్మాణాలు, పాఠశాల భవనాల కట్టడంలో నాణ్యతలో రాజీపడకుండా సమర్థవంతంగా పూర్తి చేసి ఉన్నతాధికారులతో ప్రశంసలను అందుకున్నారు.

ఉట్నూరు బి.యిడి. కళాశాలలో జాతీయ ఉత్తమ గేయ రచయిత సుద్దాల అశోక్ తేజ గారు రచించిన 'శ్రమకావ్యం' గ్రంథ గానాన్ని ఉసావే ఆధ్వర్యంలో నిర్వహించాము. ఈ సమావేశములో తెలంగాణ కొత్త చరిత్ర నిర్మాణ కన్వీనర్ ఎస్.హరగోపాల్, అమ్మయాది కార్యక్రమాన్ని నిర్వహించే పెండెం సత్యనారాయణ, నా సాహితీ గురువు ముప్పా మల్లేశం గారులతో పాటుగా మరికొంత మంది ఆత్మీయ మిత్రులు పాల్గొన్నారు. వారందరికి భీం రావ్ గారు ఇంట్లో అథిత్యమిచ్చారు. అభిమాన పూర్వకమైన వారి అతిథి మర్యాదలకు వాళ్ళంతా పులకించిపోయారు.

పాఠశాల విద్యార్థులకు సాహిత్య ప్రక్రియల్లో పోటీలు నిర్వహిస్తే వారికి బహుమతులను అందిస్తారు. కవి మిత్రుల రచనల ప్రచురణకు కావలసిన ఆర్థిక సహకారం ప్రకటిస్తారు. ఉద్యోగ పనుల్లో తీరికలేకపోయినా సాహితీ సమావేశాల్లో పాల్గొంటారు. సంస్కారవంతమైన సాహిత్య సృజనకు వెన్నుదన్నుగా ఉన్నందుకు గాను నా 'శతారం' పుస్తకాన్ని ఆయనకు అంకిత మిచ్చాను. చెడు వ్యసనాలకు యువతరం బలికావద్దని, వాళ్ళల్లో దాగిన ప్రతిభను వెలికితీసే కార్యక్రమాలను నిర్వహించాలని అనేక పర్యాయాలు నాకు సూచించారు.

మైదాన ప్రాంత నాగరికతకు, ఆదివాసీ గిరిజన సంస్కృతికి ఉట్నూరు ప్రాంతం పట్టుగొమ్మ లాంటిది. మన దేశం యొక్క ఉత్తర,దక్షణ సరిహద్దులను ఉట్నూరు ఏజెన్సీ కలుపుతున్నది. భిన్నమైన ఆచార వ్యవహారాలతో ఈ ప్రాంతం విలసిల్లుతున్నది. బహు భాషలను మాట్లాడే కూడలి ఉట్నూరు. అందుకనే ఈ ప్రాంతం నుండి వెలువడే సాహిత్యం ప్రత్యేకమైనది. విశాలమైన అరణ్యమున్నది. విస్తృతమైన జీవన పోరాటాలున్నాయి. ఆదివాసీ గిరిజన ఉద్యమాలున్నాయి. ఉపావే దశాబ్ది ప్రయాణంలో వాటిని రచనల ద్వారా రికార్డు చేస్తూనే ఉన్నది. ఉసావే బలోపేతం కావాడంలో ఆయన సహకారం మరువలేనిది.

ఒక్కమాటలో ఆయన గురించి చెప్పాలంటే 'గిరి బాంధవులు భీం రావ్' అంటే చాలు. ఆయనకు ఉద్యోగ పదవి విరమణ శుభాకాంక్షలు.
నిగర్వి,స్నేహశీలి, వివాద రహితుడు శ్రీ రాథోడ్ భీం రావ్ గారి ఉద్యోగ పదవీ విరమణ సందర్భాన్ని పురస్కరించుకుని యువకవి మిత్రుడు ఆత్రం మోతిరామ్ 'గిరిజన బాటసారి' పేరుతో రాసిన ఆరు పదుల ఆయన జీవన ప్రస్థానం మనందరికి స్ఫూర్తివంతమైనది. మోతిరామ్ కు అభినందనలు.



**గోపగాని రవీందర్**
**9440979882**

## ఎమ్మార్పీఎస్ మండల కన్వీనర్ గా దాట్ల సుధాకర్ నియామకం

జోర్దార్ రిపోర్టర్ ఎల్కతుర్తి

మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి (ఎమ్మార్పీఎస్) హనుమకొండ జిల్లా అధ్యక్షులు గంగారపు సుమన్ మాదిగ ఎల్కతుర్తి గ్రామానికి చెందిన దాట్ల సుధాకర్ ను మండల కన్వీనర్ గా నియమిస్తూ శనివారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా దాట్ల సుధాకర్ మాట్లాడుతూ మండల కన్వీనర్ గా నా నియామకానికి సహకరించినటువంటి ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు మేడి పాపయ్య మాదిగ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పొలిమేర బాలస్వామి జిల్లా అధ్యక్షులు గంగారపు సుమన్ మాదిగ వికలాంగుల హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు సాతురి వెంకన్న మాదిగలకు కృతజ్ఞతలు తెలిపారు మండలంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కమిటీ జిల్లా కమిటీ ఎటువంటి కార్యచరణ



ఇచ్చిన ప్రజల్లోకి తీసుకెళ్లి సామాజిక ఉద్యమాల్లో ప్రజల తరపున పోరాటాలు చేస్తాను అని తెలిపారు

# తెలంగాణ ఉద్యమకారుల ఫోరం మహా పాదయాత్ర పోస్టర్ ఆవిష్కరణ.

జమ్మికుంట జోర్దార్ ప్రతినిధి.

తెలంగాణ ఉద్యమకారుల పోస్టర్ ఆవిష్కరించిన హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి వొడితల ప్రణవ్ మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమ సమయంలో ఉద్యమకారుల కృషి మరువలేనిదని గుర్తు చేశారు.
గత బి ఆర్ స్ ప్రభుత్వంలో తెలంగాణ ఉద్యమకారులను వాడుకొని వొదిలేశారని కానీ తెలంగాణ ఇచ్చిన పార్టీ కాంగ్రెస్ ఇప్పుడు ప్రజా ప్రభుత్వంలో ఉద్యమకారులను గుర్తించి 250 గజాల ఇంటి స్థలాన్ని కేటాయించడం జరిగిందని అన్నారు.
తెలంగాణలో సబ్బండ వర్గాల సంక్షేమం కోసమే తెలంగాణ ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు.



ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎక్కటి సంజీవ రెడ్డి, తెలంగాణ ఉద్యమకారుల ఫోరం యువజన కో కన్వీనర్ అన్నం ప్రవీణ్, నియోజక వర్గం అధ్యక్షులు ఊకంటి మల్లాచారి, రావుల రాజ బాబు, ఆరె రమేష్ రెడ్డి, వినయ్, శ్రీకాంత్ రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

## భద్రాద్రి స్వేరోస్ ఆధ్వర్యంలో ఆర్. ఎస్. పి.పుట్టినరోజు వేడుకలు..

భద్రాద్రి జోర్దార్ ప్రతినిధి.

భద్రాద్రి జిల్లాలోని పాల్వంచ పట్టణంలోని,పూర్ణ టీ స్టాల్ నందు, డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ పుట్టినరోజు వేడుకలు, భద్రాద్రి స్వేరోస్ వారి ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా జరిగినాయి. స్వేరోస్ వ్యవస్థాపకులు భావితరల దిశా నిర్దేశకులు,అంబేద్కర్ ఆశయాల వారసుడు, ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ రిటైర్డ్,ఐపీఎస్ పుట్టినరోజు వేడుకల్ని పురస్కరించుకుని, ఆయన చేసిన సేవలను పలువురు ప్రస్తావించారు. అనంతరం, పాల్వంచ స్వేరోస్ వ్యూహకర్త హరిబాబు స్వేరో కొండ జంపన్న స్వేరో , భద్రాద్రి స్వేరోస్ ప్రెసిడెంట్ కీసరి రవీందర్, సెక్రటరీ, సముద్రాల సత్యనారాయణ, పలువురు స్వేరోస్,




రాజకీయ నాయకులు, అధికారులు, అభిమానులు, తదితరులు పాల్గొని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ పుట్టినరోజు వేడుకలను కేక్ కట్ చేసి ఆనందోత్సవాలతో జరుపుకున్నారు.